

## వివేక్ ఫ్యామిలీ దళితులే కాదు..

- నిరూపించేందుకు నేను సిద్ధం
- పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్

- వివరాలు 3లో..



## ఐపీఎల్ కప్ బీజేపీదే..

- 400 స్థానాలతో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు తథ్యం
- కాంగ్రెస్ టీంకు ప్లేయర్స్ దొరకడం లేదు
- ఎంపీ బండి సంజయ్

- వివరాలు 4లో..

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 06

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | ఆదివారం 14 ఏప్రిల్ 2024 | పేజీలు 6




## బీజేపీ, బీఆర్ఎస్‌లపై.. పొన్నం పోరు

- సమస్యలపై నిలదీతకు నేడు కరీంనగర్‌లో దీక్ష
- ఆది నుంచీ ప్రభాకర్ ఉద్యమ నాయకుడే..
- పొన్నం దీక్షతో ఇరు పార్టీల్లోనూ అలజడి
- అధికారం చేపట్టాక మొదటిసారి దీక్షలోకి..

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

తెలంగాణ ఉద్యమకారుడు.. పార్లమెంటులో తెలంగాణవాదాన్ని బలంగా వినిపించిన నాయకుడు.. పెప్పర్ స్ప్రేకు సైతం వెనకాడకుండా రాష్ట్ర కోసం పోరాడిన కీలక నేత. రాష్ట్రం సిద్ధించినా పదేళ్ల పాటు పార్టీ నిర్ణయాలకు కట్టుబడుతూ.. పార్టీని అంటిపెట్టుకుని ఉన్న జననేత. ఇప్పుడు రాష్ట్రమంత్రిగా కొనసాగుతున్నప్పటికీ కేంద్రంలోని బీజేపీ, గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీలపై ఆయన పోరుకు సిద్ధమయ్యారు. ఆ ప్రభుత్వాల వైఫల్యాలపై గళమెత్తనున్నారు. స్టూడెంట్ లీడర్ నుంచి.. మంత్రి స్థాయికి ఎదిగిన పొన్నం ప్రభాకర్.. నేడు కరీంనగర్‌లో దీక్షకు పూనుకున్నారు. పొన్నం దీక్ష చేపడుతుండడం తో ఆ రెండు పార్టీల్లోనూ అలజడి మొదలైంది.

3



(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కరీంనగర్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులే ఆధారం. మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు అంటూ తోక పేర్లతో ఎన్నో హాస్పిటల్స్ ఇక్కడ ఉన్నాయి. అయితే.. ఇప్పుడు ఆ ఆస్పత్రులు రోగులను నిలువునా దోచుకుంటున్నాయి. హాస్పిటల్స్ దోపిడీ ఇలా ఉంటే.. వీరికి ఆర్ఎంపీ, పీఎంపీల సహకారం అంతాఇంతా కాదు. గ్రామాల్లోని మెడికల్ ప్రాక్టిషనర్స్ వీరికి కమీషన్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. 1980-90లో పీపుల్స్‌వార్ ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మెడికల్ ప్రాక్టీషనర్లు ఉండేవారు. ప్రస్తుతం వారి ధోరణి పూర్తిగా మారిపోయింది. పూర్తి కమర్షియల్‌గా మారిపోవడమే కాకుండా.. కార్పొరేట్ ఆస్పత్రుల నుంచి కమీషన్లు తీసుకుంటున్నారు. రోగి చెల్లించే ఫీజుల నుంచి 30 నుంచి 60 శాతం వరకు కమీషన్లు అందుకుంటున్నారు. అటు కార్పొరేట్ ఆసుపత్రులు సైతం కమీషన్లు ఇచ్చి రోగులను ఆసుపత్రులకు రప్పించుకునే పరిస్థితి కనిపిస్తోంది. అయితే.. రోగిని ఆస్పత్రికి తీసుకొచ్చే ముందే సంబంధిత ఆస్పత్రి వారితో 'నీకెంత.. నాకెంత' అంటూ మాట్లాడుకుంటున్నారని తెలుస్తోంది.

2

### ఏ గ్రామాల్లో చూసినా పదుల సంఖ్యలో..

కరీంనగర్ జిల్లాలో 300లకు పైగా ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో కరీంనగర్ పట్టణంలోనే 200లకు పైగా చిన్నా, పెద్ద హాస్పిటల్స్ ఉన్నాయి. వీటన్నింటికీ అనుసంధానంగా సుమారు 4వేల మంది ఆర్ఎంపీలు పనిచేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో జ్వరం, దగ్గు, దమ్ము, ప్రాథమిక చికిత్స వరకు ఆర్ఎంపీ, పీఎంపీలు చేసే వైద్యంపై అభ్యంతరాలు ఏమీ ఉండవు. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స మినహా ఆపరేషన్లు చేయడం, స్టెరాయిడ్స్ ఇవ్వడం, యాంటీ బయోటిక్స్ వాడకూడదు. కరీంనగర్ గోదావరిఖని, జగిత్యాల, సిరిసిల్ల వంటి పట్టణాల్లో ప్రైవేటు ఆసుపత్రులకు ఆదాయాన్ని సమకూర్చిపెట్టే సాధనాలుగా వీరు మారిపోయారు.

# నీకెంత.. నాకెంత?

- బిల్లులో 20 నుంచి 50 శాతానికి పైగా కమీషన్
- అవసరం లేకున్నా ల్యాబ్ టెస్టులు.. అక్కడా కమీషన్
- ఉమ్మడి జిల్లాలో 4 వేలకు పైగా ప్రైవేటు ప్రాక్టీషనర్లు

## పేద రోగుల నుంచి కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ

### కమీషన్ ఏజెంట్లుగా ఆర్ఎంపీలు, పీఎంపీలు

GENERAL NEWS

# నీకెంత..? నాకెంత..?



**పేద రోగుల నుంచి కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ**

**కమీషన్ ఏజెంట్లుగా ఆర్ఎంపీలు, పీఎంపీలు**

**బిల్లులో 20 నుంచి 50 శాతానికి పైగా కమీషన్**

**అవసరం లేకున్నా ల్యాబ్ టెస్టులు.. అక్కడా కమీషన్**

**ఉమ్మడి జిల్లాలో 4 వేలకు పైగా ప్రైవేటు ప్రాక్టీషనర్లు**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కరీంనగర్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులే ఆధారం. మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు అంటూ తోక పేర్లతో ఎన్నో హాస్పిటల్స్ ఇక్కడ ఉన్నాయి. అయితే.. ఇప్పుడు ఆ ఆస్పత్రులు రోగులను నిలువునా దోచుకుంటున్నాయి. హాస్పిటల్స్ దోపిడీ ఇలా ఉంటే.. వీరికి ఆర్ఎంపీ, పీఎంపీల సహకారం అంతాఇంతా కాదు. గ్రామాల్లోని మెడికల్ ప్రాక్టిషనర్స్ వీరికి కమీషన్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. 1980–90లో పీపుల్స్‌వార్ ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మెడికల్ ప్రాక్టీషనర్లు ఉండేవారు. ప్రస్తుతం వారి ధోరణి పూర్తిగా మారిపోయింది. పూర్తి కమర్షియల్‌గా మారిపోవడమే కాకుండా.. కార్పొరేట్ ఆస్పత్రుల నుంచి కమీషన్లు తీసుకుంటున్నారు. రోగి చెల్లించే ఫీజుల నుంచి 30 నుంచి 60 శాతం వరకు కమీషన్లు అందుకుంటున్నారు. అటు కార్పొరేట్ ఆసుపత్రులు సైతం కమీషన్లు ఇచ్చి రోగులను ఆసుపత్రులకు రప్పించుకునే పరిస్థితి కనిపిస్తోంది. అయితే.. రోగిని ఆస్పత్రికి తీసుకొచ్చే ముందే సంబంధిత ఆస్పత్రి వారితో 'నీకెంత.. నాకెంత' అంటూ మాట్లాడుకుంటున్నారని తెలుస్తోంది.

### ప్రొఫెషనల్ డాక్టర్లకు మించి సంపాదన

గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీ(రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్), పీఎంపీ (ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్) నుంచి పట్టణాల్లోని పెద్ద డాక్టర్ల వరకు పేద, మధ్య తరగతి రోగుల నుంచి వసూలు చేసే డబ్బులతోనే బతుకుతున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఇన్‌పేషంట్‌గా చేరినప్పుడే రెఫర్ బై ఫలానా అనే కాలంలో సదరు మెడికల్ ప్రాక్టీషనర్ పేరును రాసుకుంటున్నారు. వసూలు చేసిన మొత్తం నుంచి మాట్లాడుకున్న కమీషన్ ఇవ్వడం పరిపాటిగా మారింది. కరీంనగర్ జిల్లాలో జరిగే వైద్య వ్యాపారంలో మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల పేషెంట్లు ఇలా చాలా వరకు మోస పోతున్నారు. ఆయా ప్రాంతాల ఆర్ఎంపీలు నేరుగా కరీంనగర్‌లోని తమకు కమీషన్లు ఇచ్చే ఆసుపత్రులకు బలవంతంగా పంపిస్తున్నారు. అయితే.. ఇలా కమీషన్లు తీసుకుంటూ ప్రొఫెషనల్ డాక్టర్ కూడా సంపాదించలేనంత సొమ్మును కేవలం రెఫరల్ కేసుల ద్వారా ఆర్ఎంపీలు సంపాదిస్తున్నారు. అలా సంపాదించిన డబ్బుతో డాక్టర్లను నియమించుకుని సొంతంగా హాస్పిటల్స్ ఏర్పాటు చేసుకున్నవారు కూడా ఉన్నారు. దీంతో కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు పూర్తిగా అక్రమ మార్గంలోనే పయనిస్తున్నాయి. ఆసుపత్రుల యాజమాన్యాలు డాక్టర్లకు లక్షల రూపాయల వేతనాలు ఇస్తూ పోషిస్తున్నాయి. ఇంత పెద్ద మాఫియా కొనసాగుతున్నా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం. ఎవరూ పట్టించుకోకపోవడంతోనే వారి వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగిపోతోందని సమాచారం.

### అక్షరం ముక్క రాకున్నా..

సాధారణంగా గ్రామాల్లోని మెడికల్ ప్రాక్టిషనర్లు పెద్దగా చదువుకొని ఉండరు. అక్షరం ముక్క రాని ఆర్ఎంపీలు, పీఎంపీలు డాక్టర్ల పేరుతో చలామణి అవుతున్నారు. ఇంటికి వచ్చి మందులు ఇచ్చే మెడికల్ ప్రాక్టిషనర్ల వెనుక పెద్ద మాఫియానే నడుస్తోంది. కమీషన్లు, గిఫ్టులు, వాటాలు, స్టార్ హోటళ్లలో విందులు, విదేశీయానాలు ఇలా చెప్పుకుంటూ పోతే.. కొందరు ఆర్ఎంపీలు అనుభవిస్తున్న రాజభోగం అంతా ఇంతా కాదు. కరీంనగర్‌తోపాటు కొన్ని పట్టణాల్లోని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీలకు కమీషన్లు ఇచ్చి మరీ రోగులను ఆసుపత్రులకు రప్పించుకుంటున్నారు. ఇలాంటి కమీషన్లకు ఆశపడుతున్న ఆర్ఎంపీలు రోగులను భయపెట్టి మరీ వారు చెప్పిన ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారు. అవసరం లేకపోయినా రోగుల్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించి అడ్డగోలు ఆపరేషన్లు చేయిస్తున్నారు. చిన్నపాటి జబ్బులకు కూడా రకరకాల పరీక్షలు చేయించి తమ వాటా తీసుకుంటున్నారు. ఇటీవల ఆర్ఎంపీలు ఏర్పాటు చేస్తున్న క్లినికల్ సంఖ్య పెరుగుతోంది. వీళ్లకు కమీషన్లు ఇచ్చేందుకు ప్రతీ ఆసుపత్రిలో ప్రత్యేకంగా పీఆర్‌వోను ఏర్పాటు చేసుకు న్నారు. ఏ ఆపరేషన్‌కు ఎంత కమీషన్ ఇవ్వాలి, ఏ ఆర్ఎంపీలకు ఎంత ముట్టజెప్పాలో వీరు చూసుకుంటారు. అప్పుడప్పుడూ గ్రామాలకు వెళ్లి ఆర్ఎంపీలతో కొత్త డీల్స్ కుదుర్చుకుంటారు. జిల్లా వైద్యాధికారులు ఎవరూ పీఎంపీ, ఆర్ఎంపీల ద్వారా సాగుతున్న దందాపై కనీసం దృష్టి పెట్టడం లేదు.

### ఏ గ్రామాల్లో చూసినా పదుల సంఖ్యలో..

కరీంనగర్ జిల్లాలో 300లకు పైగా ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో కరీంనగర్ పట్టణంలోనే 200లకు పైగా చిన్నా, పెద్ద హాస్పిటల్స్ ఉన్నాయి. వీటన్నింటికీ అనుసంధానంగా సుమారు 4వేల మంది ఆర్ఎంపీలు పనిచేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో జ్వరం, దగ్గు, దమ్ము, ప్రాథమిక చికిత్స వరకు ఆర్ఎంపీ, పీఎంపీలు చేసే వైద్యంపై అభ్యంతరాలు ఏమీ ఉండవు. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స మినహా ఆపరేషన్లు చేయడం, స్టెరాయిడ్స్ ఇవ్వడం, యాంటీ బయోటిక్స్ వాడకూడదు. కరీంనగర్ గోదావరిఖని, జగిత్యాల, సిరిసిల్ల వంటి పట్టణాల్లో ప్రైవేటు ఆసుపత్రులకు ఆదాయాన్ని సమకూర్చిపెట్టే సాధనాలుగా వీరు మారిపోయారు.

### ప్రభుత్వం ఆదేశాలు బేఖాతరు

గ్రామాల్లోని ఆర్ఎంపీ, పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్సకే పరిమితం కావాలని.. అంతకుమించి వైద్యం అందిస్తే కఠిన చర్యలు తప్పవని ఇటీవల ప్రభుత్వం హెచ్చరించింది. కానీ.. అలాంటి నిబంధనలు ఇప్పటివరకైతే ఎక్కడా అమలైన దాఖలాలు కనిపించడం లేదు. ప్రభుత్వం చెప్తున్నా వారంతా కమీషన్ ఏజెంట్లుగా మారి.. తమ పనిని తాము చేసుకుంటూ పోతున్నారు. కొంత మంది ఏకంగా అబార్షన్లు చేస్తున్న ఆరోపణలు సైతం ఉన్నాయి. చాలా చోట్ల వైద్యం వికటించి పలువురు పేషెంట్లు చనిపోయిన దాఖలాలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్య శాఖ స్పందించి వారిపై తగిన విధంగా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బిజెపి చేసిన అన్యాయంపై దీక్ష

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్రానికి చేసిన అన్యాయంపై నిరసన దీక్ష చేపడుతున్నట్లు డీసీసీ కార్యాలయం తెలిపింది. దీక్ష కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు పురుమల్ల శ్రీనివాస్, కె కె మహేందర్ రెడ్డి, ప్రణవ్ బాబుతోపాటు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని మండలాల బ్లాక్, మండల, పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల/విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొననున్నట్లు పేర్కొంది.



## బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీనివాస్

**తెలంగాణ క్యాపిటల్, చిగురుమామిడి:** భారతీయ జనత పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియార్ నాయకులు పొన్నం శ్రీనివాస్ ను నియామిస్తూ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణరెడ్డి శనివారం నియామక పత్రం అందజేశారు. నియామాకం పత్రం అందజేసిన అనంతరం బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శ్రీనివాస్ ను అభినందించారు. పార్టీ అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలని,రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని వారికి పిలుపునిచ్చారు.తన నియామాకానికి కృషి చేసిన పార్టీ శ్రేణులందరికి శ్రీనివాస్ ధన్యావాదాలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి, బండి సంజయ్ కుమార్ గెలుపుకోసం నిరంతరం సైనికుడీలా పని చేస్తానని పొన్నం శ్రీనివాస్ చెప్పారు.



## బాల్య మిత్రునికి ఆర్థిక సాయం అందజేత

**తెలంగాణ క్యాపిటల్, చిగురుమామిడి:** రేకొండ గ్రామానికి చెందిన బోయిని శివకుమార్ (40) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆసుపత్రి పాలు కావడంతో ఆర్థి క ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న 1996–97 పదో తరగతి బాల్యమిత్రులు శనివారం శివకు మార్‌కు రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. తీగల అంజయ్య, తాట్ల తిరుపతి, తమ్మిశెట్టి రాములు, తీగల చంద్రమౌళి, చెంజర్ల తిరుపతి, కె. మధు, నాంపల్లి మురళి, మెడవేణి రమేష్, కొమ్మెర తిరుపతి రెడ్డి, పంకర్ల శ్రీనివాస్, ఎగ్గిడి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్ ,మండల అనిల్, అప్పాల సదానందం ఎరుకొండ రాజు, మోర తిరుమల, అందె సరస్వతి, రాజ్యలక్ష్మి, తిరుమల, ఉమ పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

POLITICAL NEWS

# బీజేపీ, బీఆర్ఎస్‌లపై పొన్నం పోరు

**సమస్యలపై నిలదీతకు నేడు కరీంనగర్‌లో దీక్ష**

**ఆది నుంచీ ప్రభాకర్ ఉద్యమ నాయకుడే..**

**పొన్నం దీక్షతో ఇరు పార్టీల్లోనూ అలజడి**

**అధికారం చేపట్టాక మొదటిసారి దీక్షలోకి..**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**



తెలంగాణ ఉద్యమకారుడు.. పార్లమెంటులో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించిన నాయకుడు.. పెప్పర్ స్ప్రేకు సైతం వెనకాడకుండా రాష్ట్ర కోసం పోరాడిన కీలక నేత. రాష్ట్రం సిద్ధించినా పదేళ్ల పాటు పార్టీ నిర్ణయాలకు కట్టు బడుతూ.. పార్టీని అంటిపెట్టుకుని ఉన్న జననేత. ఇప్పుడు రాష్ట్రమంత్రిగా కొనసాగుతున్నప్పటికీ కేంద్రంలోని బీజేపీ, గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీలపై ఆయన పోరుకు సిద్ధమయ్యా రు. ఆ ప్రభుత్వాల వైఫల్యాలపై గళమెత్తనున్నారు. స్టూడెంట్ లీడర్ నుంచి.. మంత్రి స్థాయికి ఎదిగిన పొన్నం ప్రభాకర్.. నేడు కరీంనగర్‌లో దీక్షకు పూనుకున్నారు. పొన్నం దీక్ష చేపడుతుండడంతో ఆ రెండు పార్టీల్లో అలజడి మొదలైంది.

**స్టూడెంట్ యూనియన్ లీడర్‌గా..**

కళాశాల రోజుల నుంచే పొన్నం ప్రభాకర్ విద్యార్థి నాయ కుడు. 1987-1988లో ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళా శాల యూనియన్ అధ్యక్షుడయ్యారు. 1987-1989 వరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. 1987 నుండి 1988 వరకు కరీంనగర్ జిల్లా కళాశాలలకు కన్వీనర్‌గానూ పనిచేశారు. 1989 నుండి 1991 వరకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా, 1992-1998 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. ఆ తరు వాత 1999 నుండి 2002 వరకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2002 నుండి 2003 వరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2002-2004 వరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. డీసీఎంఎస్ అధ్యక్షుడిగా, ఆ తరువాత రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా కొనసాగారు. 2009లో కాంగ్రెస్ టికెట్ పై కరీంనగర్ నుండి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు. వివిధ పార్లమెంటరీ కమిటీలకు సభ్యుడిగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. అంతకుముందు స్టూడెంట్ యూనియన్ లీడర్‌గానూ సమస్యలపై పోరాడారు.

**బీజేపీ, బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన**

అధికార పార్టీ మంత్రి అయి ఉండి.. పొన్నం ప్రభాకర్ దీక్షకు దిగుతుండడంతో ప్రత్యర్థి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల్లో ఆందోళన నెలకొంది. ఓ వైపు లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడం.. మరోవైపు ప్రచారం ఊపులో సాగుతుండ డంతో పొన్నం దీక్ష చేపడుతుండడంతో ఆ రెండు పార్టీల్లో అలజడి మొదలైంది. ఎన్నికల వేళ దీక్ష చేపడుతుండడంతో కాంగ్రెస్ పార్టీకి కలిసి రావచ్చనే అభిప్రాయాలూ వెల్లడవు తున్నాయి. ఇప్పటికే పత్రిక ప్రథినిధుల సమావేశంలో మాట్లాడిన పొన్నం.. ఇరు పార్టీలకు పెద్ద ఎత్తున సవాల్ విసి రారు. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎవరికైతే ఇచ్చారో వాళ్లనే బీఆర్ఎస్ వారు ఓట్లు అడగాలని నిలదీశారు. 'మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడు తాం' అంటూ హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. 'తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్ప మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐ లతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫొటో పక్కన మోదీ ఫొటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు' అం టూ అటు బీజేపీ పైనా విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీ యాల కోసం వాడుకోవడం సరికాదన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు. వీటన్నింటిపై నిలదీసేందుకు ఏప్రిల్ 14న కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ వేదికగా దీక్ష చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా.. అధికారం చేపట్టాక మంత్రి హోదాలో పొన్నం ప్రభాకర్ దీక్ష చేపడుతుండడం ఇదే తొలిసారి.

# వివేక్ ఫ్యామిలీ దళితులే కాదు..

**నిరూపించేందుకు నేను సిద్ధం**

**పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి సంచలన ఆరోపణలు**

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కుటుంబం అసలు దళితులే కాదని, ఈ విషయాన్ని నిరూపించేదుకు తాను సిద్ధమని పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ సవాల్ విసిరారు. శ్రీనివాస్ మంచిర్యాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'నీ కొడుకు వంశీ ఎట్లయితడని వివేక్‌ను ప్రశ్నించారు. వివేక్ భార్య బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తని.. ఆమెకు జన్మించిన వంశీ దళితుడు కాదని' అన్నారు. వివేక్ భార్య తన చెల్లి, తల్లి లాంటిదని, ఆమె కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. వంశీ భార్య కూడా ఎస్సీ కాదన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ బిడ్డలుగా తమకు ఈ విషయంలో మాట్లాడే హక్కు వంద శాతం ఉందన్నారు. వివేక్ భార్య, వంశీ భార్య ఇద్దరు ఎస్సీ అయితే తాము మాట్లాడింది తప్పేనన్నారు. మీరు నకిలీ దళితులని ప్రూవ్ చేస్తామని ఫైర్ అయ్యారు. వివేక్ కుటుంబానికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే తమపై అసత్య ఆరోపణలకు తెర మీదకు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేక్ సొంత మీడియాను, యూట్యూబ్ ఛానల్లను అడ్డం పెట్టుకుని ఇష్టం వచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గోమాస శ్రీనివాస్ అమ్ముడు పోయాడని తనకు ఆయనే టికెట్ ఇప్పించారని ప్రచారం చేస్తున్నారని.. ఇది సమంజసం కాదని.. వివేక్ అసత్య ప్రచారాలు చేస్తే ప్రజాకోర్టు పెట్టి శిక్షిస్తామని హెచ్చరించారు. వివేక్ కుటుంబం వల్ల మూడు కులాలు అన్యాయానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యే టికెట్లు అన్నదమ్ములు ఇద్దరు తీసుకోవడం ఎంపీ టికెట్ ఆయన కొడుకుకు ఇవ్వడంతో ఇక్కడ ఉండే మాదిగ సోదరులు, నేతకాని సోదరులు, స్థానికంగా ఉండే మాల సోదరులకు రాజకీయంగా అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉండే ఈ కులాల వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు అవ్వడం లేదన్నారు. తమది సామాజిక రాజకీయ ఉద్యమం అన్నారు. మాదిగ నేతకాని స్థానిక మాల సోదరులు కలిసి ఉద్యమం చేస్తానని గోమాత శ్రీనివాస్ స్పష్టం చేశారు. 30 ఏళ్లుగా వెంకటస్వామి కుటుంబం ఏ,బి,సి, డి వర్గీకరణకు అడ్డం పడుతున్నారని, వెంకటస్వామి ఉన్నప్పటి నుండి మాదిగలకు అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు. మాదిగలు, నేతకానిలు స్థానికంగా ఉండే మాలలకు అన్యాయం జరుగుతుంటే.. ఎందుకు ఓటు వేయాలని శ్రీనివాస్ ప్రశ్నించారు. బీజేపీలో తమ చేతిలో ఉందని.. గోమాసా ఎంపీ టికెట్ క్యాన్సిల్ చేయిస్తామని చెబుతున్నారని ఆరోపించారు. బీజేపీ వ్యక్తుల పేరుతో నడవదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీది వెంకటస్వామి వారసత్వం అయితే మాది నరేంద్ర మోడీ వారసత్వమన్నారు.








# ఉద్దెర మాటలు చెప్పి.. అడ్డగోలు హామీలిచ్చి

**ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్**

**(తెలంగాణ క్యాపిటల్, హుస్నాబాద్)**

కాంగ్రెస్ ఉద్దెర మాటలు.. అడ్డగోలు హామీలిచ్చి ఆరు గ్యారెంటీల అబద్ధాల పునా దులపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చింద ని.. ప్రజలను మాయచేసి మభ్యపెట్టిందని.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియో జకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువజన చైతన్య సదస్సు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే 2001లో తెలంగాణ ఉద్యమం పుట్టిం దని, 14 ఏళ్ళు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదులపై కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మాణం చేసి కోటి ఎకరాలకు సాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరెంటు కోతలు మొదలయ్యాయని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ ఒక్క గుడి తేలేదని, ఒక్క నవోదయ పాఠశాల తేలేదని పేర్కొన్నారు. పార్లమెంటులో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను భా రీ మెజారిటీతో గెలిపించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారు డు, రాజకీయ విశ్లేషకుడు వి.ప్రకాశ్ మాట్లాడుతూ.. కాంగ్రె స్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. పార్లమెం టులో ప్రజల సమస్యలపై.. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రశ్నించే గొంతు ఉండాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నిక ల్లో బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్ర శ్రీహరి, దరువు ఎల్లన్న, ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

GENERAL NEWS

# ఐపీఎల్ కప్ బీజేపీదే..

**400 స్థానాలతో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు తథ్యం**

**రాష్ట్రంలోనూ టీపీఎల్ స్టార్టయ్యింది**

**17 సీట్లను గెలిచి టీపీఎల్ కప్‌ను గెలవబోతున్నం**

**కాంగ్రెస్ టీంకు ప్లేయర్స్ కూడా దొరకడం లేదు**

**అతి తక్కువ వ్యవధిలో కాంగ్రెస్ పై ప్రజావ్యతిరేకత**

**కరీంనగర్‌లో బీజేపీని బంపర్ మెజారిటీతో గెలిపించండి**

**బూత్ విజయ్ సంకల్ప అభియాన్ సమావేశంలో బండి**



**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)**

'ఐపీఎల్ క్రికెట్ మాదిరిగానే దేశ రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ నడుస్తోంది. ఒకవైపు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ టీం బరిలో దిగింది. మరోవైపు ఐఎన్డీ కూటమి పేరుతో గుంట నక్కల పార్టీలన్నీ టీంగా బరిలో ఉన్నయ్. ఆ కూటమి టీంను చిత్తుగా ఓడించి 400 స్థానాలతో కేంద్రంలో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ కొట్టబోతున్నరు.' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో మాదిరిగానే రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ పొలిటికల్ లీగ్ (టీపీఎల్) ఆట మొదలైందన్నారు. 'కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాతో సహా 17 మంది సభ్యుల టీం బరిలోకి దిగినం. అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు బరిలో దిగినయ్. వేర్వేరుగా బీజేపీని ఓడించడం సాధ్యం కాదని.. చీకటి ఒప్పందాలతో ఆ రెండు పార్టీలు ఒక్కటైనయ్. అయినప్పటికీ ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నాం. మోదీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నాం' అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల రాశులు పోసినా కొనేనాథుడే లేరన్నారు. కరీంనగర్‌లోని రాజశ్రీ గార్డెన్‌లో శనివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్థాయి నాయకులతో 'బూత్ విజయ సంకల్ప్ అభియాన్' సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బండి సంజయ్‌తోపాటు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. 'ఇంత పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలను చూస్తే జోష్ వస్తోంది. నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. అందులో భాగంగానే నన్ను అప్రదిష్టపాల్జేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారు. వాళ్లెన్ని కుట్రలు చేసినా జనం పట్టించుకోరు' అని అన్నారు. తాను కాంగ్రెస్ హామీలేమైనయని ప్రశ్నిస్తుంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటై తన పై దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. కరీంనగర్ నుండి వరంగల్, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట రోడ్ల విస్తరణ సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లకుపైగా తీసుకొస్తే.. తామే చేశామని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంటున్నాయంటే.. వాళ్లు ఎంతటి అబద్ధాల కోరులో అర్థం చేసుకోవాలన్నారు. గత ఐదేళ్లలో కాంగ్రెస్ నేతలు ఏనాడైనా పోరాటాలు చేశారా అని ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు రక్షణగా తానుంటానని.. కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

## మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాటు

**ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్**



**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** పర్యావరణ సంస్థ లాంటి స్వచ్ఛంద సంఘాలు మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో శనివారం ప్రకృతి పర్యావరణ సంస్థ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాయని, వాటిని మత్స్యకారులు సద్వినియోగపరుచుకుని అభివృద్ధిలోకి రావాలని మత్స్యకారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయలతో దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం గురించి ముదిరాజులకు వివరించారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ సాంప్రదాయ నీటి వనరులతోపాటు, మిడ్‌మానేర్, అన్నపూర్ణ ప్రాజెక్టు, మలక్‌పేట రిజర్వాయర్, అప్పర్ మానేరు లాంటి అనేక నీటిపారుదల ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

## హుస్నాబాద్‌లో నేడు 'బీజేపీ నిరసన దీక్ష'



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీజేపీ మరో దీక్షకు సిద్ధమైంది. ఈసారి వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ హుస్నాబాద్ వేదికగా బీజేపీ నేతలు ఆదివారం 'నిరసన దీక్ష' చేయబోతున్నారు. పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి శనివారం హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులతో కరీంనగర్‌లోని రాజశ్రీ గార్డెన్ లో సమావేశమై దీక్ష ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హుస్నాబాద్‌లోని బొమ్మ శ్రీరాం కార్యాలయంలో 'నిరసన దీక్ష' చేపడుతున్నట్లు ప్రకటించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలను తెలియజేయడంతోపాటు ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టేందుకే 'నిరసన దీక్ష' చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, రాంగోపాల్ రెడ్డి సహా వందలాది మంది నాయకులు పాల్గొన్నారు.



## పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13,14వ వార్డు(పూసల)లలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రుగ్మతలు దరిచేరవని ప్రతి ఒక్కరూ విధిగా తడి పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ వాహనం తో వచ్చిన సిబ్బందికి అందించాలని మురుగు కాలువలలో చెత్త చెదారం వేయవద్దని ప్లాస్టిక్ గాజు సీసాలు ఇతరత్రా నిలువ చేసి సిబ్బందికి అందించాలని కవర్లు ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని వాటి ద్వారా అనేక రుగ్మతలు ఎదురవుతాయని అన్నారు.వాటర్ ట్యాంక్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ తోపాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**సీపీఎం జోన్ కార్యదర్శి సుంకరి సంపత్**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** యాసంగి వరి కోతలు ప్రారంభమై 17 రోజులు కావస్తున్నా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం శోచనీయమని సీపీఎం జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీరాముల నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రకటించినప్పటికీ ఈ నియోజకవర్గ పరిధిలో ఇంతవరకు ఒక్క కేంద్రం కూడా ప్రారంభించకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రతీ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల వరి కోతలు పూర్తయిన రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. సీపీఎం కార్యకర్తలు అన్ని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి అధికార యంత్రంగాంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జోన్ కమిటీ సభ్యులు శ్రీరాముల నారాయణ, యాదవపల్లె కార్యదర్శి కసాడి పవన్, పోచంపల్లి కార్యదర్శి ఎండి గోరెమియా, మానకొండూరు కార్యదర్శి ప్రసాద్ చౌదరి సంపత్ తదితరులు పాల్గొన్నారు

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

GENERAL NEWS

## ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి



**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ శివారు ప్రాంతాలలో నెలకొల్పుతున్న రెండు ఇథనాల్ ఫ్యాక్టరీల అనుమతులను తక్షణమే రద్దు చేయాలని, లేనిపక్షంలో తాము ప్రత్యక్ష పోరాటం చేయాల్సి వస్తుందని సీపీఎం బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ హెచ్చరించారు. ఆయన శనివారం బెజ్జంకి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా ఆయా గ్రామాలలో ఫ్యాక్టరీలను పోలీసుల సాయంతో ఫ్యాక్టరీ పనులు ప్రారంభించడం సరికాదన్నారు. దొడ్డిదారుల్లో అనుమతులను పొందాలని ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల జిల్లా వాయు కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఈ ఫ్యాక్టరీల ద్వారా వచ్చే వ్యర్థ పదార్థాల వల్ల చుట్టుపక్కల గ్రామాలలో పంటలు సైతం సరిగా పండవని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. సమావేశంలో బొమ్మిడి సాయి కృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి దుర్గయ్య పాల్గొన్నారు.

## కల్లెపల్లి వాసికి అంబేద్కర్ జాతీయ పురస్కారం



**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** ఇల్లంతకుంట మోడల్ స్కూల్‌లో హిందీ పండితులుగా పనిచేస్తున్న బెజ్జంకి మండలంలోని కల్లెపెల్లి గ్రామానికి చెందిన బిగుల్ల బాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం అందుకున్నారు. ఢిల్లీలో భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు ఎస్పీ సుమనాక్షర్ ఈ అవార్డును అందజేశారు. నవలలలో దళిత చైతన్యం అనే అంశం పై పరిశోధన చేసిన బాబుకు పీహెచ్‌డీ పట్టా సైతం ఇదివంకే వచ్చింది. ఆయనకు జాతీయ అవార్డు రావడం పట్ల వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు శానగొండ రజనీ కాంత్, మిత్రులు రూపేష్, భరత్, అనిల్, పట్నం రమేష్, సాగర్, శ్రీనివాస్, బిగుల్ల మోహన్ అభినందించారు.

## జస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా సత్యనారాయణ



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ స్టేట్ ఆఫ్ తెలంగాణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా రావుల సత్యనారాయణ నియామకం అయ్యారు. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలలో త్వరలో మహాసభలు నిర్వహించి పూర్తిస్థాయి కమిటీలను వేయనున్నట్లు ఈ మేరకు రాష్ట్ర కన్వీనర్ ఎన్‌వి రమణ తెలిపారు. ఈ నియామకం కరీంనగర్ ఉమ్మడి జిల్లా జర్నలిస్టు యూనియన్ బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ పట్ల అనుకూలంగానో, వ్యతిరేకంగా గానో వ్యవహరించనని, జర్నలిస్టుల ప్రయోజనాలే పరమావిధిగా పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంతో పొన్నం ఫ్యామిలీ భేటీ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయన కుటుంబసభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 24న పొన్నం సోదరుడి కుమారుడు రాజీవ్ చంద్ర వివాహానికి హాజరుకావాలని కోరారు. ప్రభాకర్ వెంట ఆయన సోదరులు పొన్నం అశోక్, పొన్నం రవిచంద్ర, శ్రీధర్ గౌడ్, చందర్ ఉన్నారు.**



# కాలుష్య కోరల్లో కరీంనగర్ డంపింగ్ యార్డ్

### ఎస్‌జేడబ్ల్యూ హెచ్‌ఆర్‌సీసి ప్రతినిధులు

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ పట్టణం, ఆటోనగర్‌లో కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డు అభివృద్ధికి నోచుకోలేదని సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్ అన్నారు. జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డును జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డా.జి.హన్మగౌడ్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా.నోముల సంపత్ గౌడ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికంగా చెత్తను డంప్ చేయటంతో రాత్రి పూట నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగుతున్నాయని, నిత్యం చెత్త నుంచి మంటలు రావటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి ప్రజల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. డంపింగ్ యార్డ్ కాలుష్య కోరల్లో



కమ్ముకుపోయి, ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని ఆవేదన వ్యకం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం చట్టరీత్యా నేరమన్నారు. తక్షణమే డంపింగ్ యార్డును నగరానికి దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అధికారులపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం చైర్ పర్సన్ రాజేశ్వరి, కరీంనగర్ వైస్ చైర్మన్ వెంకటరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతల ముఠా అరెస్ట్



### కిలో 270 గ్రాముల గంజాయి సీజ్

**తెలంగాణ క్యాపిటల్, వేములవాడ:** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ నాగేంద్రచారి వెల్లడించారు. ప్రస్తుతం వేములవాడ పట్టణం శాస్త్రినగర్‌కు చెందిన పరిగిపండ్ల అన్వేష్, వేములవాడ పట్టణం సుభాష్ నగర్‌కు చెందిన మర్రిపల్లి సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు శుక్రవారం సాయంత్రం సుమారు వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగాయపల్లి గ్రామం శివారులో గంజాయిని అమ్ముతున్నారన్న సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్‌ఐ మారుతి తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ ఇద్దరు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. వెంటేనే ఎస్‌ఐ తన సిబ్బందితో వారిని వెబడించి పట్టుకొని వారి వివరాలు అడిగారు. వారి చేతిలోని బ్యాగ్ ఓపెన్ చేయగా టేప్‌తో చుట్టబడిన గంజాయి ప్యాకెట్ కనిపించింది. కిలో 270 గ్రాముల గంజాయిని సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా వారు గతంలో వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో ఐస్ క్రీమ్ బండి నడిపే శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్, భాను దగ్గర గంజాయి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. గంజాయి కొని అమ్మగా వచ్చే డబ్బులతో బతకావచ్చు అనే ఉద్దేశంతో గంజాయి తాగుడుకు అలవాటు పడిన వేములవాడలోని సుభాష్ నగర్‌కు చెందిన భూమేష్, అంబేద్కర్ నగర్‌కు చెందిన సచిన్, అగ్రహారంకు చెందిన సాయిలుకు అమ్మేవారమని చెప్పారు. శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్, భాను, భూమేష్, సచిన్, సాయి పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకంటామని చెప్పారు. గంజాయి కొన్నా, సేవించినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు.

## 32వ రోజుకు చేరిన నిరాహార దీక్ష

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** మూడెకరాల భూమి కోసం గూడెం గ్రామానికి చెందిన పలువురు దళితుల నిరాహార దీక్ష శనివారంతో 32వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు దళితులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాటి సీఎం దళితులకు మూడెకరాలు ఇస్తామన్న హామీ మేరకు గూడెం గ్రామంలో 60 ఎకరాల భూమిని గుర్తించి భూమి ఉన్నవారికి కేటాయించారని ఆవేదన చెందారు. ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న తమను పట్టించుకున్న



వారే లేరని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా గ్రామసభ నిర్వహించి అర్హులకు మూడెకరాల భూమిని కేటాయించాలని వారు వేడుకుంటున్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992






# శ్రీపాదరావు ఆశయాల సాధనకు కృషి చేయాలి

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**తెలంగాణ క్యాపిటల్, సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ చౌరస్తా వద్ద మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభను గొప్పగా నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించిన దుదిల్ల శ్రీపాద రావు అడుగుజాడల్లో నడవాలని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి శ్రీపాద రావుకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దుద్దిల్ల అభిమానులు పాల్గొన్నారు.

### ఇల్లంతకుంటలో..

ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీకి, రాష్ట్రానికి చేసిన సేవలను రాఘవరెడ్డి కొనియాడుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమార్, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి జమాల్, బడుగు లింగం, ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం, కరుణాకర్ రెడ్డి, ఇల్లంతకుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్ కుమార్, రాజు, రవి, మధు, మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



### డీసీసీ కార్యాలయంలో..

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 25వ వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతోపాటు నగరంలోని శ్రీపాద విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బస్టాండ్ కూడలి వద్ద శ్రీపాద విగ్రహానికి నరేందర్ రెడ్డి, ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ తోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్గా, ఐదుసార్లు శాసనసభ్యులుగా, అజాతశత్రువుగా అందరి మన్ననలను పొంది, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. తండ్రి ఆశయాలను తనయుడైన దుద్దిల్ల శ్రీధర్ బాబు నెరవేరుస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ, అభివృద్ధి విషయంలో ఒక మంథని ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నిహాల్ హైమద్, కామ్రెడ్డి రాంరెడ్డి, దన్నా సింగ్, కమరుద్దీన్, కుర్ర పోచయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ బారి, దండి రవీందర్, నెల్లి నరేష్, దీకొండ శేఖర్, పోరండ్ల రమేష్, గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, సలీముద్దీన్, రోళ్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మెతుకు కాంతయ్య, కొట్టే ప్రభాకర్, జనగామ సతీష్ రావు, లైక్ ,మాదాసు శ్రీనివాస్, షహీన్నా, ఎజ్రా, గడప అజయ్, మంద మహేష్, గన్ను మహేందర్ రెడ్డి, స్వప్న శ్రీ, సిరికొండ శివప్రసాద్, దిండిగాల మధు ,మూల జైపాల్, ఖాన్ పెల్లి కీర్తి కుమార్,, నదీమ్, బాసెట్టి కిషన్ ,మాలోతు మహాలక్ష్మి, హస్త పురం తిరుమల, జ్యోతి రెడ్డి, ఉరడి లత ,పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, ఆసిఫ్, అక్బర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



**గోదావరిఖని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీపాద రావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాగూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు, మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ హాజరయ్యారు.**

# కనీస మద్దతు ధర కల్పించాలి

**తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు**

**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కచ్చితంగా ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్, బద్దిపెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చింది..? ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు..? ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది..? అన్ని సౌకర్యాలు కల్పించారా..? అని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని



పేర్కొన్నారు. వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాణ్యమైన గన్నీ బాగులు అందించాలని సూచించారు. మల్కాపూర్ లో కొనుగోలు కేంద్రం వద్ద విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు నిర్మించాలని కలెక్టర్ కు రైతులు వినతిపత్రం అందజేశారు. ప్యాడీ క్లీనర్, తాగునీటి వసతి, షెడ్డును పరిశీలించారు.

## కరీంనగర్ దీక్షకు
# తరలిరండి



**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయాలపై, బిజెపి ప్రభుత్వ వైఫల్యాలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే నిరసన దీక్షలో మండల కాంగ్రెస్ నేతలందరూ పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ అక్కడవేని పోచయ్య పిలుపునిచ్చారు. దీక్ష కార్యక్రమం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరవుతున్నారని తెలిపారు.